ఆన్‌క్యాంపస్.. ఆఫ్‌క్యాంపస్.. ఏ ఇంటర్వ్యూ ఎలా?

ఆన్ క్యాంపస్, ఆఫ్ క్యాంపస్.. రెండు పద్ధతుల్లో జరిగే ఇంటర్వ్యూలకు వేటికవే అనుకూలతలూ ప్రతికూలతలూ ఉన్నాయి. వాటిని అర్థం చేసుకుని తగిన విధంగా సిద్ధం కావడం ద్వారా అభ్యర్థి అనుకున్న కొలువు దక్కించుకోవచ్చు. చదువు పూర్తవుతూ ఉద్యోగ ముఖాముఖిలు ఎదుర్కోబోయే విద్యార్థులు వీటి గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. రెంటికీ మధ్య వ్యత్యాసం, సన్నద్ధం కావాల్సిన విధానాన్ని గమనిస్తే విజయం సాధించడం తేలిక.

● కాలేజీలే కంపెనీలను ఆహ్వానించే ఆన్ క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థులు తమ తోటివారితోనే పోటీ పడతారు. అందువల్ల బయటతో పోలిస్తే పోటీ తక్కువగా ఉంటుంది. అదే విద్యార్థి నేరుగా వెతుక్కుంటూ వెళ్లే ఆఫ్ క్యాంపస్ ఉద్యోగాల్లో కంపెనీ స్థాయిని బట్టి, ఉద్యోగాల సంఖ్యను బట్టి, దరఖాస్తు చేసిన అభ్యర్థులను బట్టి పోటీ ఆధారపడి ఉంటుంది. ఏదైనా క్యాంపస్‌లో కంటే బయటే అభ్యర్థి అధిక పోటీని తట్టుకుని నిలబడాల్సి వస్తుంది.

● అయితే క్యాంపస్‌కి వచ్చే కంపెనీలు సాధారణంగా విద్యార్థులకు తక్కువ ప్రారంభ వేతనాలు ఇస్తూ ఉద్యోగాల్లోకి తీసుకుంటాయి. అత్యున్నత ప్రతిభాపాఠవాలు కలిగిన విద్యార్థులకు లక్షలాది రూపాయల జీతాలు ఆఫర్ చేసినా.. వీరి సంఖ్య చాలా తక్కువ. అధిక శాతం తక్కువ స్థాయి వేతనాలతోనే ఉద్యోగాలు ఇస్తుంటాయి. అదే ఆఫ్ క్యాంపస్ అయితే కాస్త ఎక్కువ జీతాలతో ఉద్యోగాల్లోకి తీసుకునే వీలుంటుంది.

● విద్యార్థులే నేరుగా వెతుక్కునే ఇంటర్వ్యూలకు హాజరయ్యేటప్పుడు మొత్తం అన్నీ వారే చూసుకోవాల్సి వస్తుంది. అయితే క్యాంపస్‌లో అయితే కళాశాల యాజమాన్యమే అన్నీ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుంది. పూర్తిగా ఇంటర్వ్యూపైనే ఏకాగ్రత పెట్టవచ్చు.

● కంపెనీలు కాలేజీకి రావడం అంటే విద్యార్థులకు అన్ని సంస్థల గురించి తెలిసే అవకాశం, ఇంకా మంచి చాన్సులు అందుకునే వీలు రెండూ ఉండవు. అదే బయట అయితే అన్ని స్థాయుల కంపెనీలపైనా ఫోకస్ ఉండి నచ్చిన చోట మెచ్చిన ఉద్యోగానికి దరఖాస్తు చేసే వీలుంటుంది.

● ఆన్ క్యాంపస్ ఇంటర్వ్యూలకు సాధారణంగా సన్నద్ధం కావడం కొంత వరకూ తేలిక. పక్కనే మెలకువలు చెప్పే అధ్యాపకులు ఉండటం, ఎంపిక ప్రక్రియ అంతా తెలిసిందే కావడం.. ఒక ఇంటర్వ్యూలో తప్పు చేసినా మరో దానిలో వాటిని సరిచేసుకునే వీలుండటం వల్ల ఒత్తిడి తక్కువగా ఉంటుంది. అయితే ఆఫ్ క్యాంపస్ ఇంటర్వ్యూలు పూర్తిగా అభ్యర్థి వ్యక్తిగత శ్రద్ధ, ప్రణాళిక, సన్నద్ధతా సరళిపైనే ఆధారపడి ఉంటాయి. అందువల్ల వీటిలో విజయం సాధించడం కొంత కష్టమే.

కొందరు విద్యార్థులు చదువుతున్న సమయంలో క్యాంపస్‌లోనే ఉద్యోగం సాధించి బయటకు పట్టాతోపాటు ఆఫర్ లెటర్ కూడా తీసుకుని వెళ్తుంటారు. అందరికీ ఇలా సాధ్యం కాకపోవచ్చు. వీరు ఆఫ్ క్యాంపస్ ఇంటర్వ్యూలను లక్ష్యంగా చేసుకుంటారు. రెండూ వేటికవే ప్రత్యేకం. వీటికి సన్నద్ధమయ్యే సమయంలో దేని పద్ధతి దానికే ఉంటుంది. మరి దేనికెలా ప్రిపేర్ అయితే బాగుంటుందో, ప్రధాన వ్యత్యాసాలేమిటో చూద్దామా..

బయట ప్రయత్నించేటప్పుడు..

■ **బలాలపై దృష్టి :** ఇటువంటి సమయంలో అభ్యర్థి తన బలాలను, నైపుణ్యాలను సమర్థంగా ప్రదర్శించాలి. కేవలం అవతలి వారు అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇవ్వడమే కాకుండా.. మొత్తంగా తన మెరుగైన ప్రదర్శనను, కంపెనీకి తన అవసరాన్ని చూపించగలిగేలా బలాలపై దృష్టి సారించాలి. పోటీలో ఎవరైనా ఉండొచ్చు కాబట్టి ఉద్యోగానికి సరిపోయేలా పూర్తిస్థాయిలో సిద్ధం కావాలి.

■ **ప్రశాంతంగా..:** అవకాశాల సముద్రంలోకి మనం ఇప్పుడే అడుగుపెట్టాం. ఇంకా చూడాల్సింది చాలా ఉంది. అందువల్ల ప్రతిదీ ఒక అవకాశంగా భావించి ప్రశాంతంగా ముఖాముఖిని ఎదుర్కోవడానికి ప్రయత్నించాలి. పాజిటివ్‌గా ఉండటం వల్ల మనల్ని మనం మెరుగ్గా చూపించుకునే వీలుంటుంది.

■ **ప్రశ్నలు.. మన గురించి చెప్పడం :** కేవలం ఇంటర్వ్యూయర్ అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇవ్వడమే కాకుండా.. ఏవైనా సందేహాలుంటే ప్రశ్నలు అడగడం, సందర్భాన్ని బట్టి మన గురించి కూడా చెప్పడం వల్ల మరింత ఆత్మవిశ్వాసంతో కనిపించవచ్చు. అది ఉద్యోగం లభించే అవకాశాలను మెరుగుపరుస్తుంది.

సన్నద్ధత

క్యాంపస్ ఇంటర్వ్యూలో..

■ సాధారణంగా వీటిలో తక్కువ రౌండ్లు ఉండటమే కాకుండా ఫార్మాట్ అంతా ముందుగా విద్యార్థులకు అవగాహన కల్పించిన విధంగానే ఉంటుంది. మొదట ఆప్టిట్యూడ్ - లాంగ్వేజ్ రౌండ్, గ్రూప్ డిస్కషన్, తర్వాత టెక్నికల్, ఆపైన హెచ్ఆర్.. సాధారణంగా ఈ విధంగా ఉంటుంది. దీనికి తగినట్లుగా విద్యార్థి సన్నద్ధమైతే సరిపోతుంది.

■ ఆన్ క్యాంపస్‌లో విజయంపై మంచి మార్కులు మొదట అధిక ప్రభావాన్ని చూపిస్తాయి. అదే సమయంలో కేవలం పాఠ్య పుస్తకాల అవగాహనే కాకుండా నైపుణ్యాలు కూడా ఉన్నట్లు చూపించుకోగలగాలి. ఈ సమయంలో థియరిటికల్‌గా కంటే ప్రాక్టికల్‌గా కనిపించేందుకు ప్రయత్నించాలి.

■ ఇంటర్వ్యూలకు వచ్చే కంపెనీల గురించి తెలుసుకోవడం, మన ఇంటర్న్‌షిప్, ప్రాజెక్టులు, సర్టిఫికేషన్స్, ఇతర ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ గురించి చక్కగా తెలియజెప్పడం.. ఉద్యోగం పట్ల ఎంత ఆసక్తిగా ఉన్నామో వివరించడం.. ఇవన్నీ సాధన చేయడం ద్వారా ఇతరులకంటే ప్రభావవంతంగా కనిపించవచ్చు.

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

కృష్ణా జిల్లాలో 164 పారామెడికల్ పోస్టులు

మచిలీపట్నంలోని ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కాంట్రాక్ట్/అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన మచిలీపట్నంలోని జీఎంసీ, జీజీహెచ్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో 164 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

★ ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, కంప్యూటర్ ప్రోగ్రామర్, ఆఫీస్ సబార్డినేట్స్, జనరల్ డ్యూటీ అటెండెంట్స్, మార్చురీ అటెండెంట్, స్టోర్ కీపర్, ఎలక్ట్రికల్ హెల్పర్, ఫిజికల్ ఎడ్యుకేషనల్ ట్రైనర్, జూనియర్ అసిస్టెంట్, జూనియర్ స్టెనో తదితరాలు.

అర్హతలు: పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత విభాగంలో ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, పీజీ డిప్లొమా, డీఫార్మసీ, బీఫార్మసీ, బీఎస్సీ, డిగ్రీ, పీజీ.

వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.

ఎంపిక: అకడమిక్ మార్కులు, పని అనుభవం, రిజర్వేషన్ ఆధారంగా.

దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'ప్రిన్సిపల్, జీఎంసీ, జీజీహెచ్ కార్యాలయం, మచిలీపట్నం' నిర్దిష్ట కౌంటర్లలో సమర్పించాలి.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 11.11.2023.

తుది ఎంపిక జాబితా వెల్లడి: 25.11.2023.

కౌన్సెలింగ్, పోస్టింగ్ జారీ తేదీ: 27.11.2023.

వెబ్‌సైట్: https://krishna.ap.gov.in/

మెడికల్, పారామెడికల్ పోస్టులు

గుంటూరులోని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నియంత్రణ కార్యాలయం గుంటూరు జిల్లాలో ఒప్పంద ప్రాతిపదికన ఎన్‌టీఈపీ ప్రోగ్రామ్‌లో 29 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

1. సీనియర్ మెడికల్ ఆఫీసర్ (టీబీ సెంటర్): 01
2. మెడికల్ ఆఫీసర్ (మెడికల్ కాలేజ్): 03
3. డాట్స్ ప్లస్ టీబీ– హెచ్ఐవీ సూపర్‌వైజర్: 02
4. టీబీ సెంటర్ స్టాటిస్టికల్ అసిస్టెంట్: 01
5. అకౌంటెంట్: 02
6. పీపీఎం కో–ఆర్డినేటర్: 01
7. జిల్లా ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్: 01
8. టీబీహెచ్‌వీ– ఎన్‌జీవో/ పీజీ (మెడికల్ కాలేజ్): 06
9. ల్యాబ్ టెక్నీషియన్: 06
10. సీనియర్ ట్రీట్‌మెంట్ ల్యాబ్ సూపర్‌వైజర్: 06

అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్మీడియట్, డీఎంఎల్‌టీ, ఎంబీబీఎస్, ఎండీ, డిప్లొమా, డిగ్రీ, డీసీఏ, పీజీ, పీజీ డిప్లొమా.

వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.

దరఖాస్తు రుసుము: ఓసీ అభ్యర్థులకు రూ.500. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, మహిళలు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.300.

దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తును అవసరమైన పత్రాలు జోడించి గుంటూరులోని డీటీబీసీవో కార్యాలయానికి రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి. **దరఖాస్తుకు చివరి తేదీ:** 10.11.2023.

వెబ్‌సైట్: https://guntur.ap.gov.in/

బీఈఎంఎల్ లిమిటెడ్‌లో 101 ఎగ్జిక్యూటివ్‌లు

బెంగుళూరులోని బీఈఎంఎల్ లిమిటెడ్- ఓపెన్ రిక్రూట్‌మెంట్ ద్వారా వివిధ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల ఎంపిక కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

★ **ఖాళీలు:** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, సీనియర్ మేనేజర్, ఆఫీసర్ తదితరాలు.

మొత్తం పోస్టులు: 101.

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమాతో పాటు పని అనుభవం ఉండాలి.

ఎంపిక: రాత పరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.500. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 20-11-2023.

వెబ్‌సైట్: https://www.bemlindia.in/

ఐఆర్ఈఎల్ లిమిటెడ్‌లో సూపర్‌వైజర్, జూనియర్ సూపర్‌వైజర్‌లు

ముంబయిలోని ఐఆర్ఈఎల్ (ఇండియా) లిమిటెడ్- రెగ్యులర్ ప్రాతిపదికన వివిధ ప్రాజెక్టులు/ యూనిట్‌లు/ కార్యాలయాల్లో కింది ఖాళీల భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

1. జూనియర్ రాజభాష అధికారి– 04
2. జూనియర్ సూపర్‌వైజర్ (కెమికల్)– 04
3. జూనియర్ సూపర్‌వైజర్ (అడ్మిన్)– 04
4. మైనింగ్ మేట్– 08
5. మైనింగ్ సర్వేయర్– 01
6. మైనింగ్ ఫోర్‌మాన్– 04
7. సూపర్‌వైజర్ (ఎలక్ట్రికల్)– 02
8. సూపర్‌వైజర్ (సివిల్)– 02
9. సూపర్‌వైజర్ (ఫైనాన్స్)– 03

అర్హత: సంబంధిత విభాగంలో హెచ్ఎస్‌సీ/ డిప్లొమా/ డిగ్రీ/ పీజీతో పాటు పని అనుభవం ఉండాలి.

ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్/ ట్రేడ్ టెస్ట్/ కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్, సైకోమెట్రిక్ టెస్ట్ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.500. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఈఎస్ఎం, మహిళా అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది. **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** 14.11.2023.

వెబ్‌సైట్: https://www.irel.co.in/

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

ఐడియా అఫర్

1. వీడియో మేకింగ్/ఎడిటింగ్
స్టైపెండ్: నెలకు రూ.5,000-15,000
దరఖాస్తు గడువు: నవంబరు 16
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, ఫైనల్ కట్ ప్రో, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్
☛ internshala.com/i/81fea4

2. ఐటీ బిజినెస్ డెవలప్‌మెంట్
స్టైపెండ్: నెలకు రూ.8,000-15,000
దరఖాస్తు గడువు: నవంబరు 16
అర్హతలు: ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, లింక్డ్‌ఇన్ మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/05b66d

వీడియో మేకింగ్/ ఎడిటింగ్

సంస్థ: పయస్ గాబా
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: నవంబరు 16
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ప్రీమియర్ ప్రో, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/8eec2a

గ్రాఫిక్ డిజైన్

సంస్థ: ఇంటిగ్రల్ సొల్యూషన్
స్టైపెండ్: నెలకు రూ.6,000-8,000
దరఖాస్తు గడువు: నవంబరు 16
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, వీడియో ఎడిటింగ్
☛ internshala.com/i/ac77e8

ఫైనాన్స్ రిసెర్చ్

సంస్థ: టీమ్ వర్క్ ఫైనాన్షియల్ సొల్యూషన్ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.1,000-5,000
దరఖాస్తు గడువు: నవంబరు 16
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
☛ internshala.com/i/4eeb38

హైదరాబాద్‌లో

ఫిల్మ్ ప్రొడక్షన్

సంస్థ: రెల్మ్ స్టూడియోస్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: నవంబరు 14
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, ఫొటోగ్రఫీ, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/aa99e5

సైకాలజీ

సంస్థ: టెర్రాబ్లూ ఎక్సిటీ
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: నవంబరు 15
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/255e67

హార్డ్‌వేర్ ఇంజినీరింగ్

సంస్థ: క్రియోల్యాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: నవంబరు 14
అర్హతలు: సర్క్యూట్ డిజైన్, ఎంబెడెడ్ సిస్టమ్స్, పీసీబీ డిజైన్, సోల్డరింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/2c7d75

సూపర్‌వైజర్ ట్రెయినీగా చేరతారా?

ఇండియన్ రేర్ ఎర్త్స్ (ఐఆర్ఈఎల్-ఇండియా) లిమిటెడ్ 56 నాన్-అన్‌యూనియనైజ్డ్ సూపర్‌వైజర్ ట్రెయినీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. డిగ్రీ, ఇంజినీరింగ్ డిప్లొమా అర్హతతో అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష, స్కిల్/ ట్రేడ్/ కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

గ్రాడ్యుయేట్ ట్రెయినీ (ఫైనాన్స్) -03, గ్రాడ్యుయేట్ ట్రెయినీ (హెచ్ఆర్)-04, డిప్లొమా ట్రెయినీ (సివిల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్/ కెమికల్)- 37, ట్రెయినీ (జియాలజిస్ట్/ పెట్రోలజిస్ట్)-08, ట్రెయినీ కెమిస్ట్-04 ఖాళీలు ఉన్నాయి. మొత్తం 56 పోస్టుల్లో అన్‌రిజర్వుడ్‌కు 22, ఈడబ్ల్యూఎస్‌కు 06, ఓబీసీ-ఎన్‌సీఎల్‌కు 15, ఎస్సీలకు 9, ఎస్టీలకు 04 కేటాయించారు.

ఏ అర్హతలు ఉండాలి?

1 గ్రాడ్యుయేట్ ట్రెయినీ (ఫైనాన్స్): కామర్స్ డిగ్రీ.
2 గ్రాడ్యుయేట్ ట్రెయినీ (హెచ్ఆర్): ఏదైనా డిగ్రీ.
3 డిప్లొమా ట్రెయినీ (సివిల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్/ కెమికల్ ఇంజినీరింగ్): సివిల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్/ కెమికల్ ఇంజినీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా.
4 ట్రెయినీ (జియాలజిస్ట్/పెట్రోలజిస్ట్): జియాలజీ/ అప్లైడ్ జియాలజీలో డిగ్రీ.
5 ట్రెయినీ కెమిస్ట్ : మూడేళ్ల ఇంజినీరింగ్ డిప్లొమా/ కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టుగా సైన్స్ డిగ్రీ.

◆ ఈ పోస్టులన్నింటికీ రెగ్యులర్‌గా కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయడానికి అర్హులు. యూఆర్/ ఓబీసీ (ఎన్‌సీఎల్)/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 60 శాతం, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో డిగ్రీ పాసవ్వాలి.

◆ ఎంఎస్-ఆఫీస్, విండోస్ పరిజ్ఞానం తప్పనిసరి.

◆ అన్ని పోస్టులకూ 26 సంవత్సరాలు మించకూడదు. గరిష్ఠ వయసులో ఓబీసీ (ఎన్‌సీఎల్) అభ్యర్థులకు 3 ఏళ్లు, ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఈఎస్ఎంలకు 3 ఏళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు 10-15 సంవత్సరాలు, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 5 ఏళ్ల సడలింపు ఉంటుంది.

అన్‌రిజర్వుడ్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ (ఎన్‌సీఎల్) కేటగిరీలకు చెందిన పురుష అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ.500. దీన్ని ఆన్‌లైన్‌లో చెల్లించాలి. మహిళలు, ఎస్సీ/ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఈఎస్ఎం కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు ఫీజు లేదు.

దరఖాస్తుకు చివరి తేదీ: 14.11.2023
వెబ్‌సైట్: http://www.irel.co.in/

ఎంపిక విధానం

రాత పరీక్ష, స్కిల్/ ట్రేడ్/ కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. వయసు, విద్యార్హతలు, అనుభవం ఆధారంగా ముందుగా కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ)కు ఎంపికచేస్తారు.

సీబీటీ: దీంట్లో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. ప్రశ్నపత్రం హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఉంటుంది. రెండు పేపర్లు ఉంటాయి. పేపర్-1లో ప్రొఫెషనల్ నాలెడ్జ్‌కు సంబంధించిన 100 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. పేపర్-2లో జనరల్ నాలెడ్జ్/అవేర్‌నెస్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీకి, జనరల్ ఇంగ్లిష్‌కు చెందిన 50 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకూ 1 మార్కు. నెగెటివ్ మార్కింగ్ లేదు. జనరల్ (యూఆర్), ఈడబ్ల్యూఎస్, ఓబీసీ (ఎన్‌సీఎల్) అభ్యర్థులు ప్రతి పేపర్‌లోనూ 40 శాతం, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 35 శాతం మార్కులు సాధించాలి. దీంట్లో ప్రతిభ చూపిన అభ్యర్థులను స్కిల్/ ట్రేడ్/ కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్‌కు 1:5 నిష్పత్తిలో ఎంపిక చేస్తారు. ఇది అర్హత పరీక్ష మాత్రమే. రాత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగానే అభ్యర్థుల తుది జాబితాను రూపొందిస్తారు.

రాత పరీక్ష కేంద్రాలు: ముంబయి, నాగ్‌పుర్, త్రివేంద్రం, కొచ్చి, భువనేశ్వర్, నాగర్‌కోయిల్. అభ్యర్థులు రెండు కేంద్రాలను ఎంపిక చేసుకోవచ్చు. ఆ తర్వాత వీటిని మార్చడానికి అవకాశం ఉండదు. ఎంపికైన అభ్యర్థులకు మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తారు. వీరిని దేశంలోని సంస్థ యూనిట్లు/ ఆఫీసుల్లో ఎక్కడైనా నియమించవచ్చు.

సన్నద్ధత: పేపర్-1లో డిగ్రీ లేదా డిప్లొమాలో చదివిన సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు ఇస్తారు. కాబట్టి వాటిని పునశ్చరణ చేసుకోవాలి. చదివిన అంశాలే నని నిర్లక్ష్యం చేయకుండా వాటిపై పట్టు సాధించాలి.

◆ బ్యాంక్, ఆర్ఆర్‌బీ పోటీ పరీక్షల పాత ప్రశ్నపత్రాల్లోని జనరల్ నాలెడ్జ్/ అవేర్‌నెస్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీకి, జనరల్ ఇంగ్లిష్‌కు సంబంధించిన ప్రశ్నలను సాధన చేయడం వల్ల ప్రయోజనం ఉంటుంది.

◆ వివిధ వెబ్‌సైట్లలో అందుబాటులో ఉండే నమూనా పరీక్షలు రాస్తే మేలు. ఏయే అంశాల్లో మెరుగ్గా ఉన్నారో, వేటిల్లో వెనకబడి ఉన్నారనే విషయంలో స్పష్టత వస్తుంది.

◆ నమూనా పరీక్షలు రాయడంతో నైపుణ్యాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుని మెరుగుపరుచుకునే వీలు కలుగుతుంది.

◆ పట్టు తక్కువ ఉన్న చాప్టర్లకు ఎక్కువ సమయాన్ని కేటాయించి పరిజ్ఞానాన్ని పెంచుకోవచ్చు.

◆ పోటీ పరీక్షల్లో సమయానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. నిర్ణీత వ్యవధిలో ప్రశ్నలన్నింటికీ సమాధానాలు రాయడంపైనే విజయం ఆధారపడి ఉంటుంది. సాధన ద్వారా దీనిపై పట్టు సాధించవచ్చు.

సివిల్స్‌కు ప్రయత్నించాలని...



ఎంబీఏ చేసి రెండేళ్లు మార్కెటింగ్ జాబ్ చేశాను. ఇప్పుడు ఉద్యోగం మానేసి సివిల్స్ కోచింగ్ తీసుకోవాలనుకుంటున్నా. నాకు 28 ఏళ్లు. ఈ వయసులో ప్రయత్నిస్తే ఫలితం ఉంటుందా?- పి.కార్తీక్

■ సివిల్స్ రాయడానికి జనరల్ కేటగిరికి చెందినవారికి 32 సంవత్సరాలు నిండేవరకు గరిష్ఠంగా 6 అవకాశాలు, ఓబీసీ కేటగిరికి చెందినవారికి 35 ఏళ్లు నిండేవరకు 9 అవకాశాలు, ఎస్సీ/ఎస్టీ కేటగిరి వారికి 37 ఏళ్లు నిండేవరకు అపరిమిత అవకాశాలుంటాయి. అదేవిధంగా జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ కేటగిరీల దివ్యాంగులకు 42 సంవత్సరాలు నిండేవరకు 9 అవకాశాలు, ఎస్సీ/ఎస్టీ కేటగిరి దివ్యాంగులకు 42 సంవత్సరాలు నిండేవరకు అపరిమిత అవకాశాలుంటాయి. ముందుగా, పై వాటిలో మీ కేటగిరికి ఎన్ని అవకాశాలున్నాయో తెలుసుకోండి. మీరు సివిల్స్ నిర్ణయాన్ని 28వ ఏట తీసుకున్నారు కాబట్టి, ఇప్పటినుంచి కనీసం నాలుగేళ్లు.. అంటే 32 సంవత్సరాలు నిండే వరకు మరో ఆలోచన లేకుండా, సివిల్స్ సన్నద్ధత మీదే దృష్టి పెట్టాలి. సివిల్స్‌లో కొన్ని వందల ఉద్యోగాలకు లక్షల మంది దరఖాస్తు చేస్తారు. కాబట్టి, పోటీ చాలా ఎక్కువ.

సివిల్స్ రాయాలనే నిర్ణయం తీసుకొనేముందు... 1) మీకు సివిల్స్ తప్ప మరే ఉద్యోగమూ చేయలేనంత బలమైన ఇష్టం ఉందా? 2) వచ్చే నాలుగేళ్ల పాటు మీ ఆర్థిక అవసరాలు ఎలా తీర్చుకుంటారు? 3) ఒకవేళ సివిల్స్ సాధించడంలో విఫలమైతే మీముందు ఏ ప్రత్యామ్నాయాలున్నాయి? 4) జయాపజయాలతో సంబంధం లేకుండా సివిల్స్ లక్ష్యంతో కొన్నేళ్లపాటు ప్రయాణించగల ఓపిక ఉందా? 5) కొన్ని సంవత్సరాలపాటు రోజుకు కనీసం 15 గంటలు చదవగలిగే సామర్థ్యం మీకుందా?. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోండి.

సివిల్స్ పరీక్షలో విజయం సాధించడమనేది చాలా విషయాలపై ఆధారపడి ఉంటుంది. అతి కొంతమంది మాత్రమే మొదటి ప్రయత్నంలో విజయం సాధిస్తే, మరికొంతమంది రెండు/మూడు/నాలుగో ప్రయత్నంలో విజయం సాధిస్తున్నారు. చాలామంది అభ్యర్థులు తమకు అర్హత ఉన్న అవకాశాలన్నీ పూర్తయినా విజయం సాధించలేకపోతున్నారు. కానీ సివిల్స్‌కు సన్నద్ధమైనవారు ఇది కాకపోయినా ఇతర పోటీ పరీక్షల్లో విజయ సాధించి మెరుగైన ఉద్యోగాలు పొందగల్గుతున్నారు. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని సరైన నిర్ణయం తీసుకోండి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

చదువు
కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలున్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.
మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512
edc@eenadu.in